

# ఎలా పిలవను?

శ్రీ రామారావు.

ఉదయం తొమ్మిది గంటలౌతుంది. కుర్చీలో కూచుని, ఆలోచిస్తున్నా, నా ప్రియురాలిని గురించి. మోహం మనిషికి వేడెక్కిస్తుంది. వెర్రెక్కిస్తుంది. ఆమె గురించి తలచుకున్నప్పుడల్లా నా మన సదోలా అయిపోతుంది. మోహమనేది స్త్రీనిచూడకపోయినా, ఆమె గురించి విన్న, సుందరమైన ఆమె ఆకారం కన్నుల ముందర కనబడి, మనసుని పట్టుకుని, యెంతో బలవంతంగా లాగుతుంది.

మిత్రుడు ప్రకాశం దగ్గరనుంచి వుత్తరంవొచ్చింది– తన పెండ్లికి నన్ను ముందుగానే రమ్మని. వాడు పెండ్లి చేసుకుంటుంటే నే నెందుకు? నన్నీవిధంగా యేడిపించడానికా? వాడు సంతోషంగా పెండ్లి చేసుకుంటే బ్రహ్మచారివాణ్ని నే నెందుకంట? నాలో యీకష్టాలూ అతనికి తెలీకపోయినా అతనికోర్కె తో సేయడం మంచిదికాదు. వెళ్లాను.

ప్రకాశం చాలా సరదాగా వున్నాడు. పనులన్నీ స్వయంగా చేయిస్తున్నాడు. నావొళ్లు మండుకొచ్చింది. యీ అవస్థలూ నాకీ వుద్యోగం లభించడం యిది రెండోసారి. యేదో లేని సంతోషాన్ని తెచ్చిపెట్టుకొని, పడకగది యెంతో శృంగారంగా అజంతా గృహంలా తయారు చేశా.. కాని.

ఉదయంనుండీ అలిసిపోయి వుండటం మూలాన సాయింత్రం హాయిగా విశ్రాంతి తీసుకోవాలని హాల్లో, సోఫాలో మేను వాల్చాను.

ప్రకాశం నాపక్కనే కూచున్నాడు. గుమాస్తా శుభలేఖలు పంపడానికి చిరునామాల జాబితా చదువుతూన్నాడు. ప్రకాశం మార్చవలసినవి, తీసేయవలసినవీ, చేర్చవలసినవీ చెప్తూన్నాడు. గుమాస్తా గుక్కతిప్పకండా బడిలో పిల్లాడు పాఠం చదివినట్టు పూరికే చదువుకు పోతూన్నాడు. గుమాస్తా చదువుతూన్నప్పుడు. పీక దగ్గర వోనరం వుబ్బుతోంది. దానికేసి చూస్తూ, సిగరెట్ కాలుస్తున్నా, యింతలోనే గుమాస్తా "మిన్ భావాని" అని చదివేసరికి, ప్రకాశం టక్కున ఆగమన్నాడు. జాబితానుండి ఆ పేరు తీసేయమన్నాడు ముఖం అదోలాపెట్టి. నేనే నాశ్చర్యపడ్డాను. ఆపేరు యెందుకు తీసేయమన్నాడు? అందులోనూ స్త్రీ పేరు? యేదో అర్థం యిందులో వుండాలి. లేకపోతే పూరికేనే వో స్త్రీపేరును తగ్గించేయడం యెందుకు?...

ప్రకాశాన్ని అడిగాను...పనిగానే. తరువాత చెప్తాను అన్నాడు. పేర్లుచూడ్డం అయిపోయింది. గుమాస్తా వెళ్ళిపోయేడు. 'భవాని' ఆపేరు యెప్పుడో నేనూ విన్నట్టు జ్ఞాపకం. అయినా మనం రోజుకీ పుస్తకాల్లో యెన్నిసార్లు భవానీపేర్లు చదవడం లేదు? ఆ మె యెవరని ప్రకాశాన్ని అడిగాను. "భవానీ! ..నువ్వెరగవూ? ..మర్చిపోయి వుంటావు అంతే...ఆమెపేరు యెందుకు తీసేసేననా నువ్వు అడుగుతూన్నావు? చెప్తా వినుమరి. ఆమె నెలా నా పెండ్లికి పిలవను చెప్పుమరి?

"కాకినాడలో మనరూం కెదురుగా వో ప్లీడరు వుండే ఆయన. ఆయనకూతురే భవాని. తెల్లగా, బక్కపలాచగా, నవ్వుముఖంతో వుండేది. మనం తరుచు వరండాలోంచి చూస్తూండేవాళ్ళం.నుల్చున్నాడు. రుమాలూ దులుపుతూను. నీకు యీసరికి జ్ఞాపకం వొచ్చే వుంటది. అయితేం, కథంతా పూర్తి నడవనీ

"ప్రతిరోజూ ఆమెని తప్పకుండా చూచేవాణ్ని చూడాపోతే నామనస సదోలా వెర్రెత్తిపోయినట్టు అయిపోయేది. నిజం చెప్పాలి ఆమె సౌందర్యం యెలాంటి వాణ్నీఅయినా ఆమె సామీప్యానికి తీసుకుపోతుంది. ఆమెలో అటువంటి ఆకర్షణా, వశీకరణా వుంది.

"సీతారాం అనే నల్లకుర్రాడొకడు మనతో టెన్నీసు ఆడుతూండేవాడు, అస్తమానూ నవ్వుతూను అంతా వాణ్ణి యేడిపిస్తూండే వాళ్ళం. వాడు ఆ ప్లీడరింట్లోవుండి చదువు కుంటుండేవాడు కాదూ?

"ఒకరోజున వాళ్ల పాపాయి పుట్టిన రోజని మనం దర్నిటీకి పిల్చాడు. మీరంతా ఆ సాయంత్రమే వెళ్లిపోయేరు నేనుమాత్రం కొంచం చీకటిపడినవరకూ వాడి దరిదాపునే వున్నాను. నేను మంచంమీద పండుకున్నాను. వాడు నా కెదురుగా కుర్చీలో కూచున్నాడు. యేదో బాతాఖానీ కొడుతూన్నా. సీతారాం దొడ్డికి వెళ్ళి వొస్తాన్ని వెళ్ళాడు. నేనాలాగే మంచం మీద పండుకున్నా...కొంత సేపటికి జోడు చప్పుడైంది. నేను కదలకండా నిద్రపోతున్నట్టు ముఖానికి చెయడ్డం పెట్టుకుని పండుకున్నా. 'భవాని' లోపలికి వొచ్చి నన్నుచూచింది. కొంచం వోఅడుగు వెనక్కివేసి, నాలిక కర్చుకుని చప్పుడుకాకుండా ముందువేళ్ల మీద నడుస్తు బీరువా దగ్గరకి వొచ్చింది. బీరువా తీసేసరికి 'క్కిరు' మని చప్పుడైంది. నాకు నిద్ర మెలుకువ వచ్చినట్టు గప్పున లేచి, ఆవేపు చూచాను. ఆమె అద్దం దగ్గరగా వెళ్ళి నిలుచుంది. ఆమె ముఖం పెండ్లి కూతురు ముఖంలా యెర్రబారింది. నేను మంచందిగి మంచి సమయం దొరికిందిగదాని లేచి ఆమెని సమీపించాను నాప్రేమ.. సందేహమంతా అమతో విన్నవించుదా మనుకున్నా. కాని నోటంట మాట రాదు చెమట పోసేసింది. చెవుల్లోంచి హూర్ మని వేడిగాలి వొస్తోంది. యిక ఆమెతో యేలా మాట్టాడ్డం? తొరగా మాట్లాడేయకపోతే సీతారాం వొచ్చాడంటే కథంతా అడ్డం తిరుగుతుంది. మెల్లిగా యేలాగో ధైర్యం తెచ్చుకుని, యేదో తడుము కుంటూ. విన్నవించాను. ఆమె వెన్నెల ముఖంలో చిరునవ్వుదొంతర్లు వాలి కాయి. బుర్ర క్రిందకి వొంచేసుకుంది. సీతారాం వొస్తాడు బాగావుండదు; లేదా వెళ్ళిపొమ్మన్నా ఆమె చెంగున లేడిలా గుమ్మం దాటింది, నవ్వుతోను. ఆమెని పట్టుకుని గట్టిగా కావలించుకుని, ఆమె యెర్రని, మృదువైన పెదవులమీద ముద్దు పెట్టుకోవా లనుకున్నా. కాని, ధైర్యం చాలిందికాదు. అయినా పిట్ట యెగిరి పోయిం తరువాత ఆలోచన కేముందిలే

"ఆ రోజు మొదలు ఆమె యిదివరలా తరుచూ వరాండాలోకి రావడం మానేసింది. యేదైనా పని మీదవొస్తే నన్నుచూచి నవ్వుతూ, కేరింతాలు కొట్టుతూ గదిలోకి దూరేది. మంత్రించినట్టు ఆమె నా మనసుని లాగేసుకుంది. ఆమెని చూచేసరికి, తలచుకునేసరికి నామనస సదోలా అయిపోయేది. మోహావేదేకంకలిగేది. నరాల్ని త్రుంచేబాధ అనుభవించేవాణ్ని.

చెప్తే నమ్మవుగాని ఆమె నన్ను కీలు బొమ్మచేసేసు కుందంటే నమ్ము. ఆమెకి వుత్తరం వ్రాద్దామనీ, ఆమెకి అంకితం జేసిన ఉద్గ్రంధపు ప్రతి పంపుదామని యెన్నోమార్లు అనుకున్నా. కాని, సాహసించి పంపలేకపోయేను.

ఒకనాడు నాటకానికి వెళ్ళాను. హాలంతా, జనంతో కిటకిట లాడుతుంది. యింకా ప్రారంభించలేదు. కూచుంటే వుక్క చూస్తోందని బైటికివొచ్చి గేటు దగ్గర నిలబడ్డాను. భవాని ఆడవారి గేట్లో కనిపించింది. నేను మెల్లిగా నడిచి ఆమె దగ్గరకి వెళ్లాను. ఆమె గోడనానుకుని బుర్ర వొంచుకుని నిలబడింది. ఆమె నేమని పలకరించను? చేతిలోవున్నా కిల్లీ ఆమెకి అందించాను. ఆమె వారగా నా వేపుచూస్తూ కిల్లీకని చేయి చాచింది. చేతిలోవున్న కిల్లీని వొదల్లేదు. ఆమె లాగింది. తొడిమ ఆమె చేతిలో వుండిపోయింది నేను నవ్వుతూ 'అసల్దే నా ఆధీనంలో వుంది" అన్నాను. "దాన్ని చూసుకుని మురిస్తే ప్రయోజనం యేముంది తెండి" అంది, పెదవులు బిగబెట్టి అదోలానా వేపు చూస్తూను. జనం అంతా లోపలికి వెళ్ళిపోతున్నారు. నాటకం ప్రారంభమై నట్టుంది. నేను తొందరగా నా పెండ్లి గురించియు యింటివద్దనుండి వుత్తరాలు వొస్తున్నాయనీ మన పెండ్లి సంగతి తెలిపితే యింటికి వ్రాస్తాన్నీ చెప్పాను. ఆమె నవ్వుతూ లన్నే తప్పకండా నేను పెండ్లి చేసుకువుంటాన్నీ యింటికి వుత్తరం వ్రాయిమనీ చెప్పింది. ఆమె కుడిచేయి పట్టుకుని అరచేతిలో ముద్దుపెట్టుకుని కిల్లీ చేతికి యిచ్చేశాను. ఆమెపైట సర్దుకుంటూ వయ్యారంగా లోపలికి వెళ్లిపోయింది. మళ్ళా బయిటికి వొచ్చి వోమారు తొంగిచూచింది. యిద్దరం నవ్వు కున్నాం. ఆ సమయంలో నే నెంతో గర్వపడ్డాను యిటువంటి ప్రియురాలగు స్త్రీకలిసికున్నందుకు.

* * *

మహాత్మగాంధీ అసహాయోద్యమం ప్రారంభించాడు. దేశంలో యువజనులంతా యెంతో వుత్సాహంతో పాల్గొన్నారు. నన్నూ దేశీయ పరిస్థితులు కలవర పర్చేయి. వుద్యమంలో చేరిపోయాను. నాకేం భయం? నా న్నా ?– దివాన్ బహద్దర్ అని యింట్లోంచి అవలికి పొమ్మంటాడా పోతాను. స్వార్జిత మైన ఆస్థితో పాలీయనంటాడా–పోనీ సొంతంగా ప్రాక్టీసు పెట్టుకుంటాను. సుఖంగా బ్రతగ్గలశక్తి నా చేతిలోనే వుంది. అలాంటపుడు మరొకరి మీద ఆధారపడడం యెందుకు? నాయకులంతా అరస్టయ్యారు. వుద్యమం నానాటికీ మంచి వుషార్ గా సాగుతుంది. నాకు ఆరు మాసాలు శిక్ష వేశారు. నాన్న యీ సంగతి తెలుసుకునివొచ్చి క్షమాపణ చెప్పమన్నాడు. ప్రాణంపోతే పోనీగాని క్షమాపణ చెప్ప నన్నాను. నాన్నకి చాలా కోపంవొచ్చింది. స్వార్జితమైన ఆస్తియేమీ కిట్టనీయ నన్నాడు. యికనుండీ యింట్లో అడుగుపెట్టనీ నన్నడు. యింకా యెన్నోవిధాల బెదిరించాడు. వాటన్నిటినీ యిదివరకే వొదులుకుని యీ వుద్యమంలో చేరాననీ ఆ జడిపింపులకి నేనేమి జడవననీ చెప్పాను.

సీ క్లాసులో మిత్రుల్తో కాలయాపన బాగానే వుందికాని ఆపాడుతిండి మాత్రం సయించేదికాదు. అలాంటపుడు వొళ్ళు మండుకొచ్చేది. మనుషులు తినే తిండేనా?. అబ్బా అవన్నీ తలుచుకుంటే గుండె జల దిరిస్తుంది యింకా యిపుడికేను.

జైలునుండి రాగానే తొరగావెళ్ళి భవానీని కల్సుకున్నా. ఆమెకూడా యీ పాటికి వుద్యమంలోనే జేరివుంటుందనీ, ఆమె నన్నుచూచి యెంతో ఆనందిస్తుంది అనుకున్నాకాని, దారి వేరైంది. నా వుద్యమం ఆమెకి కిట్టలేదు. పైగా నాన్నతో విరోధంపడ్డం ఆమెకి అసలు యిష్టంలేదు. నాన్న యింటికి రావద్దన్నాడనీ, స్వార్జితమైన నా భాగం యివ్వనన్నాడనీ యింకా యెన్నోచెప్పి ముఖం ముడిచింది. నే పెండ్లి సంగతి అడిగేశాను. యిపుడు పెండ్లి చేసుకుంటే మానాన్న యే విధంగానూ సహాయపడనీ, యీ సమ

యంలో మన పెండ్లి ప్రమాదమనీ ఆమె చెప్పింది. మరేమీ ఫరవాలేదనీ మా తాత ఆస్థిలో కొంత వొస్తుందనీ తరువాత ప్రాక్టీసు బాగుంటే మన జీవితాని కేమీ ఫరవాలేదన వొకరిమీద ఆధారపడి జీవించ డంకంటె స్వతంత్రంగా జీవించడమే మేలనీచెప్పాను. ఆమెకి నే నెన్నిచెప్పినా తలకి యెక్కలేదు. ప్రస్తుతం పెండ్లివీల్లేదనే ఆమె పట్టు. ఇది చాల పొరపాటని చెప్పాను కాని వినలేదు నా హృదయంలో కోపం జ్వాలల్లెలేచింది. యింతకీ పెండ్లి చేసుకుంటావా లేదాని ఖచ్చితాంగా అడిగాను ఆమె చెప్పినమాటల సారాం శం యేమంటే; 'నాన్నతో సఖ్యంగా వుంటే పెండ్లికి వొప్పుకుంటాను లేకపోతే వీల్లేదనీ తేల్చింది నా కిప సహ్యమేసింది నా మీద ప్రేమవుడే ఆ ముక్కలు అందా? యింతకాలంనుంచీ నన్ను ప్రేమిస్తోందా? లేక నాడబ్బు నా యే పెదవులైన్నతే మృదుమధురంగా ఆనం దించానో. వాటిగుండానే యీ వాక్యరత్నాలు వెలు వడ్డాయి. కాలం కల్పించేమార్పు చూచావా? తరువాత తెలుసుకున్నావా? ప్రకాశకీఆమెకీ పెండ్లి నిరు కవ్వ డానికి సిద్ధంగా వుండాలి.

"ఈపరిస్థితులన్నీ నన్ను కలవరపెట్టాయి. నా మిత్రులంతా ఏదో రయ్యామన్నారు బంధువులంతా పెడ ముఖాలు పెట్టారు నేనొక్కణ్ణే, అయిపోయాను. వా రెవ్వరు యేమైనా భవానీ సాయంత్రం దగాచేయ కుండా వుంటె వాటన్నిట్నీ లెక్కజేయక పోయేవాణ్ని. అమ్మతో మాట్లాడేను. పరిస్థితులన్నీ చక్కబడ్డాయి. గృహప్రవేశమైంది. మళ్లా మిత్రులు బంధువులు దగ్గర చేరారు బెల్లంవున్నచోటేగా చీమలుచేరేది! నాన్న దగ్గరకి భవానీ తండ్రి కబురుచేశారు- మా అమ్మాయి మీ ప్రకాశాన్ని చేసుకోవడానికి వుత్సాహ పడుతుం దని. దానికి నాన్నే యున్నాడంటే ప్రకాశంకూడా వొప్పు కుంటె నాకేమీ అభ్యంతరం లేదన్నారు. భవానీ కూడా కబురు పంపింది, నాలో కలిగిన మార్పుకి సంతోషిస్తూను. ఇదీకథ యింక ఆమెకు ఉత్తరం యెలా వ్రాయను? అన్నాడతను.


# జీవబ్రహ్మైక్య రాజయోగ సారామృతము

ఇది కడప శ్రీపరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే ముద్రింపబడినది.

1276-పుటలు, 48-పటములుగలది, మూడవ కూర్పు.



| | | |
|---|---|---|
| కాలికోబయిండు | రూ. | 4-4-0 |
| గూఢార్థ సంగ్రహ సహిత శ్రీ భగవద్గీత | రూ. | 2-4-0 |
| శ్రీ కబీర్ దాసు చరిత్రము | రూ. | 2-4-0 |
| శరీర దేలయ రహస్యార్థపారిజాతము | రూ. | 0-6-0 |

## చిత్రగుప్త ఆఫీసు

సాకారుపేట పోస్టు, మదరాసు